# భాషా భాగాలు

231. పేర్లను తెలియజేసే భాషాభాగమును ఏమంటారు?

జ. నామవాచకం

232. నామవాచకానికి మరో పేరు?

జ. విశేష్యం

233. గోవు, పులి, నక్క మొదలైనవి ఏ నామవాచకములు?

జ. జాతినామవాచకం

234. సంజ్ఞానామవాచకానికి ఉదాహరణ?

జ. రాముడు, గంగానది, నెల్లూరు

235. గుణనామవాచకానికి ఉదాహరణ?

జ. తెలుపు

236. పనిని తెలియజేసే నామవాచకాన్ని ఏమంటారు?

జ. గుణనామవాచకం

237. క్రియానామవాచక పదాలు?

జ. చేయు, పాడు, వండు

238. నామవాచకములకు బదులుగా వాడే భాషాభాగమునేమంటారు?

జ. సర్వనామం

239. వాడు, వారు అనేవి ఏ పురుషకు సంబంధించిన సర్వనామాలు?

జ. ప్రథమపురుష

240. మధ్యమ పురుషకు సంబంధించిన సర్వనామం ఏది?

జ. నీవు, మీరు

241. నేను, మేము అనేవి ఏ పురుషకు సంబంధించిన సర్వనామాలు?

జ. ఉత్తమ

SAKSHI

242. నిర్దేశాత్మక సర్వనామానికి ఉదాహరణలు?

జ. ఇది, అది, ఇవి

243. నామవాచకముల, సర్వనామాల గుణాలను తెలియజేసే వాటిని ఏమంటారు?

జ. విశేషణాలు

244. అతడు బ్రాహ్మణుడు అనే వాక్యంలో బ్రాహ్మణుడు అనేది?

జ. జాతి ప్రయుక్త విశేషణం

245. ఆమె దేవత్తుని భార్య అనే వాక్యంలో దేవదత్తుడు అనేది?

జ. సంజ్ఞాప్రయుక్త విశేషణం

246. లింగ, వచన, విభక్తి సూన్యములైన పదాలను ఏమంటారు?

జ. అవ్యయాలు

247. అవ్యయాల్లోని రకాలు ?

జ. ప్రతిపదోక్త అవ్యయాలు, లాక్షణిక అవ్యయాలు, సముచ్ఛయ అవ్యయాలు

248. సహజంగా ఏర్పడే అవ్యయాలు ఏ రకానికి చెందినవి?

జ. ప్రతిపదోక్త

249. ప్రతిపదోక్త అవ్యయానికి ఉదాహరణ?

జ. అక్కడ, ఊరక, భళీ

250. వ్యాకరణ శాస్త్రం ప్రకారం మారిన అవ్యయాలు ఏ రకానికి చెందినవి?

జ. లాక్షణిక

251. లాక్షణిక అవ్యయానికి ఉదాహరణమేది?

జ. చేసి, వెళ్లి, వచ్చి

252. అవ్యయానికి ఉదాహరణలు?

జ. ఔరా, ఆహా, అయ్యో, అకటా, భళీ, వహ్వా

253. పనిని తెలియజేసే భాషాభాగం?

జ. క్రియ

254. సంస్కృతంలో సుప్పులకు, ఆజ్ఞలకు ఏమని పేరు?

జ. విభక్తులు

255. పదాల మధ్య ఉండే సంబంధాలను తెలియజేసే వాటిని ఏమంటారు?

జ. విభక్తులు

256. విభక్తులను తెలియజేసే వాటిని ఏమంటారు?

జ. ప్రత్యయాలు

257. పుంలింగాలయిన, మహద్వాచకాలయిన శబ్దాలకు వచ్చే ప్రథమావిభక్తి ప్రత్యయం ?

జ. డు

258. అమహన్నపుంసకములకు, అదంత శబ్దాలకు వచ్చే ప్రథమా విభక్తీప్రత్యయం?

జ. ము

259. సంబోధనకు మరో పేరు?

జ. ఆమంత్రణం, పిలుపు

260. 'దేవదత్తుడు వంటకమును వండెను' వాక్యంలో 'ను' దేనిని తెలియజేస్తుంది ?

జ. కర్మార్థం

261. కరణ, సహార్థ, తుల్యార్థాల యోగంలో వచ్చే తృతీయా విభక్తి ప్రత్యయం?

జ. తోడ

262. 'రవి మిత్రుడికోసం కుంచెతో బొమ్మకు రంగులు వేస్తున్నాడు' వాక్యంలో కరణం

జ. బొమ్మ

263. ''రాజు సేనలతోడ యుద్ధమునకు వచ్చెను'' వాక్యంలో సహార్థం

జ. సేనల

264. సంప్రదానమునకు ఏ చతుర్థీ ప్రత్యయం వస్తుంది?

జ. కొరకు

265. అన్యార్థాది యోగజంబగు పంచమికి వచ్చే ప్రత్యయం ?

జ. వలన

266. నిర్ధారణ పంచమిలో వచ్చే ప్రత్యయం?

జ. కంటె

267. హేతువులైన గుణక్రియలకు వచ్చే పంచమీ ప్రత్యయం?

జ. పట్టి

268. శేష షష్ఠిలో వచ్చే ప్రత్యయములు ?

జ. యొక్క, కు

269. నిర్ధారణ షష్ఠిలో వచ్చే ప్రత్యయం?

జ. లోపల

270. 'సుబ్బారావుకు ఇద్దరు కూతుళ్లు' అన్న వాక్యంలో 'కు' ప్రత్యయం బోధించే అర్థం?

జ. సంబంధార్థం

271. అధికరణంలో వచ్చే సప్తమీ ప్రత్యయం ?

జ. అందు

272. అధికరణం ఏయే రకాలుగా ఉంటుంది?

జ. ఔపశ్లేషికం, వైషయికం, అభివ్యాపకం

273. సామీప్య సంబంధాన్ని తెలియజేసేది?

జ. ఔపశ్లేషికం

274. అంతటా వ్యాపించియుండుట అనే విషయాన్ని తెలియజేసేది?

జ. అభివ్యాపకం

275. ఉకారాంతజడానికి సప్తమీ విభక్త్యర్థంలో వచ్చే ప్రత్యయం?

జ. 'న' వర్ణకం

276. విభక్తులకు ముందు చేర్చే వాటిని ఏమంటారు?

జ. ఔప విభక్తికాలు

277. ఇ,టి,తి వర్ణములను ఏమంటారు?

జ. ఔప విభక్తికాలు

278. వాక్యంలో పదాలు కలిసేటప్పుడు ఉకారాంత పదాలమీద నున్ మిగిలిన అచ్చులమీద యున్ రావడాన్ని ఏమంటారు?

జ. సముచ్ఛయం

279. సంస్కృతంలో వచనాలు ఎన్ని విధాలు?

జ. 3

280. నిత్య ఏకవచనాలకు ఉదాహరణ ?

జ. అక్కడ, వరి, బంగారం, ఉప్పు

281. ఏ శబ్దాలు నిత్య ఏకవచనాలు?

జ. సస్యవాచక, సంభారవాచక, లోహవాచక

282. ఏ శబ్దాలు నిత్యబహువచనాలు?

జ. అందర్వాదులు, ధాన్యవాచకాలు, కొన్ని క్రీడావాచకాలు

283. నిత్య బహువచనములు?

జ. పాలు, ఉసుళ్లు,పేలాలు

284. స్త్రీ, తిర్యగ్జడ భిన్నములును, వాని విశేషణములను ఏమంటారు?

జ. పుంలింగం, మహద్వాచకం

285. స్త్రీలను, వాని విశేషణములను తెలియజేసే శబ్దాలను ఏమంటారు?

జ. మహతీవాచకం, స్త్రీలింగం

286. అమహద్వాచకములు ఏవి?

జ. పశువులు, పక్షులు, కదలికలేనివి

287. కద్రువనాగమాత అనేది?

జ. నిపాతం

288. రెండు ధాతువులు కలిసి ఓ కొత్త ధాతువు ఏర్పడితే అది?

జ. శబ్దపల్లవం

289. సుభాషితములు అను పదంలో సు అనేది?

జ. ఉపసర్గ

290. మేలు, కొను అను పదాలు కలిసి మేలుకొను అని ఏర్పడితే అది?

జ. శబ్దపల్లవం